ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 26.01.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రజలు ఈరోజు ఎంతో ఉత్సాహంతో ,హొగర్వంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, ఇది దేశ ప్రజాస్వామ్యశక్తిని ,ఐక్యతను చాటిచెప్పిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులకు , తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఎక్సలెన్స్ అవార్డులను ఈ రోజు ఎట్ హోం కార్యక్రమంలో ప్రదానం చేశారు.

3. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు లో 15 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు శంకుస్థాపనలు చేశారు .

4. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

ప్రధానమంత్రి – రిపబ్లిక్ డే

దేశ ప్రజలు ఈరోజు ఎంతో ఉత్సాహంతో, గర్వంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ లో జరిగిన అద్భుతమైన పరేడ్ దేశ ప్రజాస్వామ్య శక్తిని వారసత్వ సంపదను, ఐక్యతను చాటిచెప్పిందని సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు. దేశ పటిష్టమైన భద్రతా వ్యవస్థను ఈ పరేడ్ ప్రదర్శించిందని ఇది దేశ సన్నద్ధతను, సాంకేతిక శక్తిని, సామర్థ్యాన్ని, దేశ ప్రజల రక్షణ పట్ల అంచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు.

**గవర్నర్**

తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యమని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రకటించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఈ ఉదయం జరిగిన గణతంత్ర దినోత్సవేడుకల్లో గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాల భర్తీని విజయవంతంగా పూర్తి చేశామని , యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు ఉపాధి నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.

**BYTE … GOVERNOR**

పీటీసీ, హైదరాబాద్

Governor At home:

వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులకు తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ 2025 సంవత్సరానికి excellence award లను ఈ రోజు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమం లో ప్రదానం చేశారు. మహిళా సాధికారతకు ఎనలేని సేవలు అందించిన శ్రీమతి రమాదేవి కన్నెగంటి, గిరిజన సంక్షేమం కోసం కృషి చేసిన తొడసం కైలాష్, గ్రామీణ ఆరోగ్యం, మెడికల్ ఫిలాంత్రోపీ రంగంలో డా. ప్రద్యుత్ వాఘ్రే, కార్పొరేట్ వలంటీరింగ్ లో వి. రాజన్న తదితరులకు అవార్డులు ప్రదానం చే శారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్ లో ఏర్పాటు చేసిన " At home ' కార్యక్రమానికి కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డి, చీఫ్ జస్టిక్ ఆఫ్ హైకోర్టు జస్టిస్. అపరేష్ కుమార్ సింగ్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్కతో సహా పలువురు రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, MLAలు, MLCలు, ఇతర అధికారులు, పద్మ అవార్డ్ గ్రహీతలు పాల్గొన్నారు.

-MSM

మంత్రి పొంగులేటి మహబూబాబాద్ :

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు లో 15 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. వీటిలో అంతర్గత రోడ్లు ,హాడ్రైనేజీల విస్తరణ ,హాపలు అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే రైతులకు సంబంధించి రైతు బీమా ,హారైతు భరోసా ,హావంటి పథకాలను ప్రవేశపెట్టామన్నారు.

–పిటిసి, మహబూబాబాద్

**ఏదులాపురం మున్సిపాలిటీ**

ఖమ్మం జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ రోజు ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రెండున్నర కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు , డ్రైనేజీ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు.

పిటిసి, ఖమ్మం

PRAGATI SPECIAL STORY

ప్రధాన మంత్రి ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ 'ప్రగతి' 50వ సమావేశం అనంతరం ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించినప్పటి నుండి, కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు , ప్రజా ఫిర్యాదులను నేరుగా ప్రధాన మంత్రి సమీక్షించడం ద్వారా ప్రగతి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఈ రోజు ఈ ప్రత్యేక కథనంలో భాగంగా మహారాష్ట్రలోని నెరుల్-బేలాపూర్-ఉరాన్ రైల్వే లైన్ గురించి తెలుసుకుందాం. నెరుల్-బేలాపూర్-ఉరాన్ రైల్వే లైన్ వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన సబర్బన్ రైలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టు. దీనిని రైల్వే మంత్రిత్వ శాఖ 2,800 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టింది. ఈ రైల్వే లైన్‌ను మొదటి దశ నెరుల్-బేలాపూర్-సీవుడ్ నుంచి ఖార్కోపర్ వరకు , రెండవ దశ ఖార్కోపర్ నుండి ఉరాన్ వరకు రెండు దశలలో అమలు చేయటానికి ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టులో అటవీ , మడ అడవులను తొలగించటం , భూసేకరణ, రైట్-ఆఫ్-వే అనుమతులు , నగర, పరిశ్రమల అభివృద్ధి సంస్థ ( CIDCO) తో ఆర్థిక సమన్వయం వంటి అనేక చట్టపరమైన అంశాలు ఉన్నాయి.

NSD

గణతంత్ర వేడుకలు:

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ రోజు ఘనంగా జరిగాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి,హాపోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. హారాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్పీకర్  పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,హాపలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ స్పీకర్ ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

—పిటిసి, హైదరాబాద్

పద్మభూషణ్

ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు పద్మ భూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయనకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.  కేన్సర్ పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దత్తాత్రేయ డు చేసిన కృషికి సరైన గుర్తింపు లభించిందన్నారు. కేన్సర్ నివారణలో దత్తాత్రేయుడు సలహాలు ,హాసూచనలను ప్రభుత్వం తీసుకుంటున్నదన్నారు.  ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కేన్సర్ డే

కేర్ సెంటర్లను ఏర్పాటు చేసి ,హోములుగు వంటి మారుమూల జిల్లాల్లోనూ స్థానికంగా కీమో థెరపీ సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

-పిటిసి, సంగారెడ్డి

కాగజ్నగర్ అభివృద్ధికి చర్యలు

అసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. పట్టణంలో UIDFహోకింద మంజూరైన సుమారు 18 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ హరీష్ బాబు......

( సౌండ్ బైట్)

35 కోట్ల రూపాయల కేంద్రప్రభుత్వ నిధులతో తాగునీటి వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం నిర్మాణం కోసం కృషి చేస్తామని చెప్పారు ,హోప్రతి సంవత్సరం కాగజ్ నగర్ మున్సిపాలిటీకి 20హోకోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికను

తయారుచేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హా మున్సిపల్ కమిషనర్ తిరుపతి, డీఈ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**హైదరాబాద్ కలక్టరేట్ లో**

హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు గట్టి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు , ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి , చేయూత పింఛన్ల అమలు తీరును వివరించారు. ముఖ్యంగా విద్యా రంగంలో AI Excellency Labs, వైద్య రంగంలో బస్తీ దవాఖానాల సేవల గురించి ప్రస్తావించారు. మెరుగైన సేవలందించినందుకు జిల్లా యంత్రాంగానికి ISO హా సర్టిఫికేట్ రావడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులకు కలెక్టర్ , ప్రశంసా పత్రాలు అందజేశారు.

-పిటిసి, హైదరాబాద్

జనగామ జిల్లాలో

జనగామ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ,హాజిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి.ప్రతిమ , గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి శశి ,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండబోయిన హరిప్రసాద్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , గవర్న మెంట్ ప్లీడర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు .

-పిటిసి, జనగామ

వనపర్తి చెరువు

వనపర్తిలోని అమ్మ చెరువు పునర్జీవ పనులకు శాసనసభ్యుడు తూడిమేఘా రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ, వనపర్తి